# అంబేద్కర్‌కు నివాళి



జూలపల్లి : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



ఓదెల: కొలనూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 6: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు బుధవారం నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాతగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉషా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఇక్కడ మహనీయుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొంకూరి కైలాసం, వివిధ సంఘాల నాయకులు ఆరెపల్లి మానస్‌కుమార్, ఉదయ్‌కుమార్, సాగర్, అన్వేష్, ప్రశాంత్, వెంకటేశ్, సోహెల్, శ్రావణ్ పాల్గొన్నారు.

**ఓదెలలో..**

ఓదెల, డిసెంబర్ 6: కొలనూర్‌లో అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు మాటూరి రత్నం ఆధ్వర్యంలో బాబా సాహెబ్‌కు నివాళులర్పించారు. ఓదెల, పొత్కపల్లి, కనగర్తి, గుంపుల, గూడెం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచ్ సామ మణెమ్మ-శంకర్, నాయకులు దొడ్డె శంకర్, కుంచం మల్లయ్య, బైరి రవిగౌడ్, మద్దెల నర్సయ్య, పురెల్ల స్వప్న, సాత్తూరి అనిల్, సాత్తూరి రాజేశం, మాటూరి ఉపేందర్, పల్లె ప్రశాంత్, మాటూరి నర్సయ్య, మాజీ ఎంపీటీసీ బోడకుంట చినస్వామి, ఉపసర్పంచ్ తీర్థాల కుమార్, తీర్థాల వీరన్న, తాళ్లపల్లి సునిల్, రాకేశ్, కొండ్ర ఓదెలు, రమేశ్, ఎర్ర మల్లయ్య, కొండ్ర లక్ష్మణ్, కనుకయ్య పాల్గొన్నారు.

**ధర్మారంలో..**

ధర్మారం, డిసెంబర్ 6 : మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూస్కూరు జితేందర్ రావు, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి,ఎంపీటీసీ తుమ్మల రాంబాబు, బీఆర్ఎస్ నాయకులు దేవి రాజలింగయ్య, ఎన్ఆర్ఐ ద్యాగేటి ఉదయ్ యాదవ్, బండవరం సుమన్,ఎండీ అజాం బాబా, సుంచు మల్లేశం, అర్దవెల్లి రాము, గుమ్ముల నర్సయ్య, రాగుల చిన్న మల్లేశం,గాజుల రాజేష్, సోగాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలోఅంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాంపెల్లి రాజేశం, మాజీ ఎంపీటీసీ బొల్లి స్వామి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**కాల్వశ్రీరాంపూర్‌లో..**

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్ 6: స్థానిక తహసీల్‌తో పాటు పలు గ్రామాల్లో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, తహసీల్దార్ జాహెద్‌పాషా, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, మాల మహానాడు జిల్లా కన్వీనర్ మాదాసి సతీశ్, సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు, నాయకులు గాజనవేన సదయ్య, అల్లం దేవేందర్, మునీర్, బంగారి రమేశ్, రానవేన శ్రీనివాస్ పాల్గొన్నారు.

**జూలపల్లి మండలంలో..**

జూలపల్లి, డిసెంబర్ 6 : జూలపల్లి, తేలుకుంట, కాచాపూర్‌లో దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యుల ఫోరం మండలాధ్యక్షులు దారబోయిన నరసింహం, దండె వెంకటేశం, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, కార్యదర్శి తాళ్ల కిరణ్, నాయకులు మానుమండ్ల శ్రీనివాస్, మామిడిపెల్లి చంద్రశేఖర్, అడువాల తిరుపతి,సొల్లు శ్యామ్, కనకం తిరుపతి, చీదుర శ్రీనివాస్, సిపెల్లి గోపాలకృష్ణ, నల్లాల శ్యామ్ పాల్గొన్నారు.

**ఎలిగేడులో..**

ఎలిగేడు, డిసెంబర్ 6: మండల కేంద్రంతో పాటు ధూళికట్ట, నర్సాపూర్ తదితర గ్రామాల్లో వివిధ సంఘాలు, పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎలిగేడు సర్పంచ్ బూర్ల సింధూజ, , ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వరరావు, నాయకులు బూర్ల వెంకటసత్యం, మనోహర్‌రావు, కోహరి శ్రీనివాస్,అమ్ముల శ్రీనివాస్, ముంజంపెల్లి లక్ష్మణ్, గొల్లె కావేరి-భూమేశ్, జీపీ వార్డుల సభ్యులు, యువకులు పాల్గొన్నారు.



కాల్వశ్రీరాంపూర్: అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న తహసీల్దార్, సిబ్బంది




పెద్దపల్లి టౌన్ : అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న యువకులు

## లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

- డీఎంహెచ్‌వో కే ప్రమోద్‌కుమార్

పెద్దపల్లి, డిసెంబర్6: లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని డీఎంహెచ్‌వో కే ప్రమోద్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లోని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయంలో బుధవారం గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం -1994 పరిధి జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. లింగ నిర్ధారణ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. లింగ నిర్ధారణ చేయకుండా స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు చట్టంపై పూర్తి అవగాహన కల్పించాలని కమిటీ సభ్యులు సూచించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. పది వేలు జరిమాన విధించనున్నట్లు హెచ్చరించారు. లింగ నిర్ధారణ నియంత్రణకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాకేశ్, ప్రోగ్రాం అధికారి (ఎంహెచ్ఎన్) డాక్టర్ ఆర్ రాజమౌళి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఎస్ వెంకటేశ్వర్లు, కావేటి రాజగోపాల్ పాల్గొన్నారు.

## కొత్త మున్సిపల్ కార్యాలయం నుంచి సేవలు

పెద్దపల్లి, డిసెంబర్6: ప్రగతినగర్‌లోని మున్సిపల్ కార్యాలయాన్ని, పాత మున్సిపల్ ఆవరణలోకి మార్చామని బల్దియా చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి, కమిషనర్ ఆకుల వెంకటేశ్ బుధవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రగతినగర్‌లోని అద్దె భవనంలో సేవలందించామని, తిరిగి జెండా చౌరస్తా వద్ద గల పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న నూతన మున్సిపల్ కార్యాలయంలోకి మార్చినట్లు వివరించారు. ఇక నుంచి ఇక్కడ మున్సిపల్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి సేవలందిస్తారని పేర్కొన్నారు.

## జాతీయ స్థాయి సెస్టోబాల్ పోటీలకు ఎంపిక



జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో కలెక్టర్

పెద్దపల్లి, డిసెంబర్6: జాతీయ స్థాయి సెస్టోబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను జిల్లా కలెక్టరేట్‌లోని తన క్యాంపు ఆఫీస్‌లో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ బుధవారం అభినందించారు. గత నెల 3న మైటెంక్లయిన్ కాలనీలోని సీఆఆర్ క్లబ్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సెస్టోబాల్ పోటీల్లో పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు మహాలక్ష్మి, ఎన్ హరిణి, ఎం అస్మిత, ఏ అక్షర, డీ స్ఫూర్తి ప్రతిభ చూపారు.ఈనెల నెల 15, 16, 17న పంజాబ్‌లోని ధూరిలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. ఇక్కడ విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, పీఈటీ స్రవంతి, నవీన్, రజియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌పీఎస్సీ సభ్యుడికి సన్మానం



కారం రవీందర్‌రెడ్డిని సన్మానిస్తున్న టీఎన్జీవో నాయకులు

పెద్దపల్లి, డిసెంబర్6: టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, టీఎస్‌పీఎస్సీ సభ్యుడు కారం రవీందర్‌రెడ్డిని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో సన్మానించారు. బుధవారం పెద్దపల్లికి వచ్చిన రవీందర్‌రెడ్డిని టీఎన్జీవోలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. టీఎన్జీవో మాజీ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ హమీద్, టీఎన్జీవో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు రాజయ్యను సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు నాగూరి సుధీర్, ట్రెజరర్ ఆడెపు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య, అర్బన్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి , కార్యదర్శి ప్రవీణ్, అడ్డ పురుషోత్తం రెడ్డి, మనోహర్ రెడ్డి, అక్కపల్లి ప్రేమ్ సాగర్, కొంతం సురేష్ పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు అండగా ప్రభుత్వం

ఎలిగేడు, డిసెంబర్ 6: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పాటు కాబోతున్న ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల సంతోష్ రావు తెలిపారు. శివపల్లిలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి ఆదరించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఆరు హామీలను ప్రభుత్వం తప్పకుండా నెరవేర్చుతుందన్నారు. మండల అభివృద్ధికోసం పార్టీలకతీతంగా అందరినీ కలుపుకొని పనిచేస్తామని, దానికి అంతా కలిసి రావాలని కోరారు. ఇక్కడ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వరరెడ్డి, సర్పంచ్ దుగ్యాల శ్వేత-సంతోష్‌రావు, ఎలిగేడు సర్పంచ్ బూర్ల సింధూజ, ధూళికట్ట సర్పంచ్ గొల్లె కావేరి-భూమేశ్, సుల్తాన్‌పూర్ సర్పంచ్ అర్జునపెల్లి వెంకటేశ్వరరావు, లాలపల్లి సర్పంచ్ సింగిరెడ్డి ఎల్లవ్వ-రాజేశ్వరరెడ్డి, ఎలిగేడు సింగిల్‌విండో డైరెక్టర్ ఏలేటి వెంకటరెడ్డి, కొప్పెర తిరుమల్‌రెడ్డి, బూర్ల వెంకటసత్యం, ఎలిగేడు విండో మాజీ అధ్యక్షుడు గోదల శ్రీనివాసరెడ్డి,స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అన్నదాతకు నష్టం

పెద్దపల్లి/కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్6: అకాల వర్షం నష్టంతో పాటు కష్టం మిగిల్చిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. మిగ్‌జాం తుఫాన్ పెద్దపల్లి నియోజక వర్గం వ్యాప్తంగా రెండు రోజులుగా చిరుజల్లులు పడుతున్నాయి. బుధవారం ఉదయం నుంచి 5 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పెద్దపల్లి మండలంలో 1.8, సుల్తానాబాద్ మండలంలో 2.0 ఎలిగేడు మండలంలో 1.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని వాతవరణ శాఖ అధికారులు తెలిపారు. వానకాలం సీజన్ వరి కోతలు సాగుతున్న క్రమంలో చెడగొట్టు వానలతో రైతులు అతలాకుతలమవుతున్నారు. చేతికచ్చిన పంటను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. కోసి కుప్ప పోసిన ధాన్యాన్ని, కోసేందుకు సిద్ధంగా వరి చేలు ఎలా కాపాడుకోవాలో దేవుడా? అని కన్నీరు పెడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడవకుండా ఎన్ని కవర్లు కప్పినా కొంత నష్టం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కోత లేకుండా తడిచిన ధాన్యాన్ని సర్కారు త్వరగా కొనుగోలు చేసి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.



కాల్వశ్రీరాంపూర్ : ధాన్యం కుప్పలపై కప్పిన కవర్లు

## సౌండ్ సిస్టమ్ వితరణ

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 6 : పెద్దపల్లి మండలం ముత్తారం అనుబంధ గ్రామం ధర్మాబాద్ ప్రాథమికోన్నత పాఠశాలకు మాజీ ఉప సర్పంచ్ కీర్తి రాయగట్టు సౌండ్ సిస్టమ్‌ను వితరణ చేశారు. రాయగట్టు తన తండ్రి కీర్తి వెంకటయ్య జ్ఞాపకార్థం రూ. 8400 విలువైన సౌండ్ సిస్టమ్‌ను బుధవారం పాఠశాల ఆవరణలో అందజేశారు. రాయగట్టుకు హెచ్ఎం కోటేశ్వర్‌రావు, ఉపాధ్యాయు లు సంపత్‌రెడ్డి, సదయ్య, సంతోష్, అరుణ కృతజ్ఞతలు తెలిపారు.